క్లుప్తంగా

రైతుభరోసా నమోదుకు ప్రారంభమైన పోర్టల్

నకరికల్లు: రబీలో సాగుచేస్తున్న పలురకాల పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులు ఈనెల 10వతేదీలోగా ఈ-కేవైసి నమోదు చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు బుధవారం తెలిపారు. 2023-24 ఏడాదికి కొత్తగా రైతుభరోసా కోసం నమోదు చేసుకునేందురు రైతు భరోసా పోర్టల్ ప్రారంభమై ఉందని రైతులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పీఎం కిసాన్ పథకానికి ఈ-కేవైసి నమోదు చేసుకునేందుకు ఈనెల 30వతేదీ వరకు గడువు ఉందన్నారు. రైతులు తమ సమీపంలోని రైతుభరోసాకేంద్రాలలో సంప్రదించి ఫార్మర్ ఈ-కేవైసి నమోదు చేసుకోవాలని సూచించారు.

జెడ్పీ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

అచ్చంపేట: స్థానిక టీఎస్సార్ జిల్లా పరిషత్ హైస్కూలుకు స్నేహ హస్తాలు ఫౌండేషన్, ఉపాధ్యాయ బృందం వారు రూ.25విలువచేసే కంప్యూటర్‌ను విరాళంగా ఇచ్చారు. స్థానిక ఎస్.ఐ కె.పాల్ రవీంద్ర చేతుల మీదుగా హెచ్‌యం వి.లక్ష్మీనారాయణకు అందచేశారు. రూ.25వేలలో సగభాగాన్ని అంటే రూ.12500లను స్నేహ హస్తాలు ఫౌండేషన్ భరించగా మిగిలిన సగభాగాన్ని పాఠశాల ఉపాధ్యాయులు భరించారు. పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండడంతో వర్క్ లోడ్ పెరగడంతో కంప్యూటర్స్ అవసరాన్ని గుర్తించి స్నేహ హస్తాలు, ఉపాధ్యాయులు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్నేహ హస్తాలు ప్రతినిధి తాయి కరిముల్లాబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



సత్తెనపల్లి: పట్టణంలోని బార్‌అసోసియేషన్ హాల్లో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 60 మంది న్యాయవాదులు షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. అంతేకాక మరికొందరు న్యాయవాదులు ప్యాకేజీకి సంబంధించిన బాడీ చెక్ అప్, తదితర పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో సీబీఎస్‌సీ సిలబస్

పెదకూరపాడు: విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించేందుకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సిలబస్‌ను స్టేట్ నుంచి సెంట్రల్‌కు మార్చినట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సీబీఎస్ఈ సిలబస్ బోధించనున్నట్లు వెల్లడించారు. ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ప్రవేశం కోసం ఈనెల 17వ తేదీ చివరిగా నిర్ణయించినట్లు తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్‌లో చేరాలనుకునేవారు ఈనెల 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండలో కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, దరఖాస్తు చేసుకోవడం ద్వారా పలు ప్రాంతాల్లో సీటు పొందే అవకాశం ఉందన్నారు. వీటితోపాటు 7, 8, 9 తరగతుల్లో కొన్ని ఖాళీ ఉన్నాయని తెలిపారు. వాటి ఆధారంగా విద్యార్థులు సీట్లు పొందే అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వడ్డీని సంఘ ఖాతాలకు బదలాయింపు చేయాలి



సత్తెనపల్లి: అధికముగా వసూలు చేసిన వడ్డీని తిరిగి సంఘ ఖాతాలకు బదలాయింపు చేసి, ఇకపై రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా సంఘమునకు వడ్డీ శాతం తక్కువ మంజూరు చేయాలని ధూళిపాళ్ల ది. ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం సంఘ చైర్మన్ నలబోతు శివ నారాయణ, సంఘ మేనేజింగ్ డైరెక్టర్ వడ్డెంగుంట చంద్ర శేఖర్‌లు కోరారు. బుధవారం సంఘ సిబ్బంది, సంఘ సభ్యులు యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా సత్తెనపల్లి మేనేజర్ ఒ.ఒ. నాయక్‌ను కలిసి మాట్లాడారు. ది. ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్, ధూళిపాళ్ళ సంఘమునకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు విధించు వడ్డీ శాతం అధికముగా ఉన్నందు న, సంఘం వారు రైతులకు సేవ చేయుట కష్టతరం అవుతుందన్నారు. రైతులకు రావాల్సిన వడ్డీ రాయితీ వచ్చే విధముగా చేయలని కోరగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

జగనన్న పైనే ప్రజలందరి విశ్వాసం

మంత్రి అంబటి రాంబాబు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

నకరికల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పైనే ప్రజలందరి విశ్వాసం ఉందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకలగుంటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగా లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారన్నారు. చిన్నారులకు అమ్మ ఒడి దగ్గర నుంచి వృద్ధులకు పింఛన్ వరకు అన్ని వయస్సుల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైన ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. ఈనెల 7వతేదీ నుంచి 14 వరకు ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కిట్‌ను పంపిణీ చేయడంతో పాటు జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్‌లను గోడలకు, సెల్‌ఫోన్లకు అంటించాలన్నారు. ప్రతి ఒక్కరూ : 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జేసిఎస్ మండల ఇన్‌చార్జి మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, అవుదూరి అంజిరెడ్డి, హనుమంతరావు, ఆయాగ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమష్టిగా పార్టీ గెలుపునకు కృషి చేద్దాం

క్రోసూరు: వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహరథులు వలంటీర్లు జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. బుధవారం క్రోసూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పార్టీ శ్రేణులు , విలేకరుల సమావేశంలో జగనన్నే మా భవిషత్తు పోస్టర్లు ఆవిష్కించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఏప్రిల్ 7 వ తేదీ నుంచి 20 వతేదీ వరకు 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఇంటికీ సుమారు 10 నిమిషాల నుంచి 15 నిమిషాలు కేటాయించాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హత ఉండి రాకుంటే ఎందుకు రాలేదో తెలుసుకోవాలి, దానిని పరిష్కరించాలి, ప్రతి ఇంటికీ వెళ్తున్నట్లు ఫోటోలు పెట్టాలి, తనకు ,ఆయా మండలాల ఎంపీపీ, జెడ్పీటీసీలకు ప్రతి రోజు జరుగుతున్న కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు పెట్టాలన్నారు. 14 రోజుల పాటు జరిగే కార్యక్రమాంలో తప్పనిసరిగా ప్రట ఇంటికీ వెళ్లాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెలది అప్పారావు, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, ఎంపీపీ పి.కోటయ్య, బెల్లంకొండ ఎంపీపీ పద్మావెంకటేశ్వరెడ్డి, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మంగిసెట్టిశ్రీనివాసరావు, మాగులూరి అనిల్,భవిరిసెట్టి హనుమంతరావు, జూనియర్ వెంకట్రావు, పట్టీలశ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ఈదాసాంబిరెడ్డి, సయ్యద్‌అబ్దుల్‌రహీం, మర్రిశ్రీనివాసరెడ్డి, గార్లపాటిదాసు, అనుముల కోటిరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, చిన్న యలమందయ్య, చిల్కా చంద్రయ్య, సుంకరశ్రీనివాసరెడ్డి, నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యక్రర్తలు పాల్గొన్నారు.



జగనన్నే మా భవిషత్తు పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంబూరుశంకరరావు

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు..

ఎన్నో బాధతలతో పేదలు ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలకు వస్తుంటారని, వారికి సత్వర సేవలు అందించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు వైద్య అధికారులకు సూచించారు. క్రోసూరు ప్రాతమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. సిబ్బంది సరిగా విధులు నిర్వహించడం లేదని, సమయపాలన పాటించడం లేదని గుర్తించారు. ఆసుపత్రికి వచ్చిన పేదల రోగులకు సత్వర సేవలు అందించకపోయినా, విధుల్లో నిర్లక్ష్యం వహించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అదేవిధంగా వైద్య.సిబ్బంది కూడా రోగుల పట్ల ప్రేమ, బాధ్యతతో వ్యవహించారలని సూచించారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'

సత్తెనపల్లి: 'మా నమ్మకం నువ్వే జగనన్న' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకు పోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు పిలుపు నిచ్చారు. సత్తెనపల్లి మండలం భీమవరం, కట్టమూరు, భట్లూరు, గుడిపూడి, పెదమక్కెన సచివాలయాల పరిధిలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో బుధవారం నిర్వహించిన సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పురుషోత్తమరావు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టీడీపీ ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పాలన్నారు. ఎన్నికలకు ఒక ఏడాది మాత్రమే ఉన్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఇంకా దగ్గర కావాలని, వారు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోవాలన్నారు. కులాలు, మతాలు పార్టీలు రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా చేసుకొని సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వ హించనున్న 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వ హించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి చిలుకా జయపాల్, ఎంపీటీసీ దామచర్ల ధనలక్ష్మి, మండల నాయకులు షేక్ ఎలవర్తి పాటి ఇస్సా, సంకటి శ్యాంసన్, పాలేటి పిచ్చయ్య, దామచర్ల లక్ష్మీనారాయణ, మానుకొండ భూపతి, వంటిపులి దానయ్య, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రేపు కుంకలగుంటలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

నకరికల్లు: ఈనెల 7వతేదీన జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం నియోజకవర్గస్థాయిలో మండలంలోని కుంకలగుంట గ్రామంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రారంభిస్తారని మండల జేసిఎస్ కన్వీనర్ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 8గంటల కల్లా కార్యక్రమం ప్రారంభమవుతుందని మండలంలోని గృహసారథులు, సచివాలయం కన్వీనర్‌లు, వలంటీర్‌లు, పార్టీనాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు



సత్తెనపల్లి: సినీ నటుడు, స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటుకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానులు చురుగ్గా సన్నాహాలు చేస్తున్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్ లో గల కూడలి వద్ద కృష్ణ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టి బుధవారం పొక్లెయిన్‌తో గుంత తీయించి పనులు ప్రారంభించారు. ఇప్పటికే పశ్చిమ గోదావరి జిల్లా నత్తా రామేశ్వర ం లోని ఏకే ఆర్ట్స్‌లో 7.52 అడుగుల సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహం తయారై సిద్ధంగా ఉందని, అతి త్వరలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సూపర్ స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమాన సంఘ నాయకుడు, సీనియర్ న్యాయవాది ఎం.వీ.సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవరశెట్టి రవి కుమార్, తదితరులు ఉన్నారు.

నేడు గురుకుల కళాశాలలో రెజ్లింగ్ సెలక్షన్స్

అచ్చంపేట: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏపి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పల్నాడు జిల్లా అమెచ్యూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం జిల్లా స్థాయి రెజ్లింగ్ సబ్ జూనియర్, జూనియర్ రెజ్లింగ్(కుస్తీ) ఎంపికలు జరుగుతాయని కళాశాల పీడీ జి.భూషణం బుధవారం తెలిపారు. ఎంపికలలో పాల్గొనేవారు ఆదార్ కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు. పూర్తి వివరాలకు :8309426350 నంబరుకు ఫోను చేసి తెలుసుకోవచ్చని చెప్పారు.

బహుజనుల బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్





బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నేతలు, పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళ్ళులర్పిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు.

ముప్పాళ్ళలో

ముప్పాళ్ళ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భారతదేశం ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డిలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇన్‌చార్జ్ ఆర్ఐ లు కపిల్‌దేవ్, అంజనేయులు, ఆయా గ్రామాల వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు గోపుయలమందయ్య, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు గద్దలక్రిస్టఫర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆశోక్, కె.రమేష్, పరిమిరత్నం, రాంబాబు, వీరస్వామి, నేలపాటినిమ్మయ్య పాల్గొన్నారు.

బెల్లంకొండలో...

బెల్లంకొండ: మండల కేంద్రంలో బుధవారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ చెన్నుపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి పాల్గొని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాటూరి చిట్టిబాబు, బాబూజీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అదే విధంగా బెల్లంకొండ ఎస్సీ కాలనీలో పార్టీ ఎస్సీ నాయకులు గడ్డిపర్తి చినబాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు అన్నపరెడ్డి సర్శిరెడ్డి, మౌలాలి, దరియా, పెండ్యాల మల్లేశ్వరరావు, కందుల పున్నారావు, బడాదబచ్చా తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెంలో...

రాజుపాలెం: మండలంలోని కొత్తబోధనంలో క్రాంతి దళిత అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్‌జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ రామాంజనేయులు ,మాతంగిదాసు, పౌలు, విక్టర్‌పాలులు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

సత్తెనపల్లి: దేశ సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, సమతావాది, తొలి హరిత విప్లవయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతిని ఘనంగా నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ 1936-1986 వరకు ఐదు దశాబ్దాలకు పైగా పార్లమెంటు సభ్యుడిగా నిరంతరాయంగా పాల్గొనడం, దేశపౌరుల సంక్షేమం కోసం ఆయన చేసిన అంకిత భావానికి నిదర్శన మన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌ర మావత్ కోటేశ్వరరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, నాయకులు యాసారపు బాబు, కోడిరెక్క దేవదాసు, రేపూడి రవి తేజ, గొల్లపల్లి రాము, కాటుమాల డేవిడ్, శెట్టి ఆనంద్, అవ్వారు శ్రీను, సందెపోగు గాంధీ, షేక్ మౌలాలీ, బండి మల్లిఖార్జున రెడ్డి, గని, తుమ్మల వెంకటేశ్వరరావు, సెగ్గెం వెంకటేశ్వరరావు, వల్లెం నరసింహారావు, స్థానిక నాయకులు తదితరులున్నారు.

వాడవాడలా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

పట్టణంలో వాడవాడలా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అమరావతి బస్టాప్ సెంటర్‌లో యాసారపు బాబు నేతృత్వంలో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎస్సీ కమిషన్ మెంబర్ కట్టెపోగు బసవరావు హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గార్లపాటి ప్రభాకర్, రేపూడి రవితేజా, కూచిపూడి సైమన్, చిలుకా రమణయ్య, తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన సేవలను కొనియా డారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.





అచ్చంపేటలో...

అచ్చంపేట: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడుని, ఆయన ఎంతో కష్టపడి అంచలంచలుగా ఉన్నత స్థాయికి ఎదిగారని అచ్చంపేట ఎస్ఐ కె.పాల్ రవింద్ర తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

చర్మకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో

క్రోసూరు: చర్మకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీజీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమరావతి బస్టాండ్ సెంటర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని దొడ్లేరు గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సదర్భంగా ఆయన చిత్రపటానికి దళిత నాయకులు, గ్రామపెద్దలు ఘనంగా నివాళులర్పించారు.

వైభవంగా నరసింహుని కల్యాణ మహోత్సవం

బెల్లంకొండ: మండలంలోని పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామంలోని అటవీ ప్రాతంలో గల కేతవరంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ వేడుకలు బుధవారం రాత్రి వైభవంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువ జాము నుండే ప్రారంభమైన స్వామి వారి కల్యాణ ఉత్సవాల్లో భాగంగా నిత్య ఉపాసన, బలిహరణ కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం పెండ్లి కుమారిగా ఉన్న స్వామి వారిని ఆలయ అర్చకులు మేళతాళాల నడుమ విద్యుత్ దీప అలంకరణలతో ఉన్న కల్యాణ మండపానికి తీసుకొని వెళ్లారు. అనంతరం ఎదురుకోలు మహోత్సవం నిర్వహించారు. బుధవారం రాత్రి 12 గంటల సమయంలో స్వామి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. గురువారం ఉదయం నిత్య ఉపాసన, బలిహరణ, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. స్వామి వారి కల్యాణ వేడుకల అనంతరం నిర్వహించే రథోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఈఓ రామకోటిరెడ్డి తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

ఆర్థిక చేయూతనిచ్చే సేవలు స్ఫూర్తిదాయకం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు

సత్తెనపల్లి: ఒంటరి మహిళలు, పేద వర్గాల్లో కుటుంబ ఆదాయ వనరులు మెరుగుపడేలా, ఆర్థిక చేయూతనిచ్చేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో జరిగిన కలాం చేయూత 11వ విడత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి 8వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి రేపూడి రవితేజ అధ్యక్షత వహించగా కలాం చేయుత కార్యక్రమం వ్యవస్థాపకుడు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు వెలుగురి శరత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది . భారతదేశపు ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకుని అబ్దుల్ కలాం చేయూత సేవా కార్యక్రంలో భాగంగా పట్టణములోని 8వ వార్డు లో నివాసం ఉంటున్న గౌర్రెపాటి కెజియా దీప్తికి గ్రైండర్న్ అందించారు. ఆమె కుటుంబ జీవనోపాధికి ఇది ఏంతో ఉపకరిస్తుంది అని వక్తులు అన్నారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, షేక్ మౌలాలి, సెగ్గెం వెంకటేశ్వర్లు, బండి మల్లికార్జున్ రెడ్డి, వల్లెం నరసింహారావు, గుంటూరు జానీ, యాసారపు బుజ్జి, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.



మహిళకు గ్రైండర్న్ అందిస్తున్న బాబూరావు, వెలుగూరి శరత్, నాయకులు

కన్నా మాకు చేసిందేమీలేదు

మాదిపాడు గ్రామ వైఎస్సార్ సీపీ శ్రేణులు

అచ్చంపేట: పెదకూరపాడు నియోజకవర్గానికి 20సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తమకు ఒరగబెట్టిందేవిలేదని.. గ్రామంలో జరిగిన అభివృద్ధి అంతా గత మూడున్నరేళ్లలోనే ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హయాంలోనే జరిగిందని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై కన్నా లక్ష్మీనారాయణ చేసిన ఆరోపణలను బుధవారం వారు తీవ్రంగా ఖండించారు. తమ గ్రామ పంచాయతీ పరిధిలోని సతెమ్మగుడిని అభివృద్ధి చేసేందుకు రూ.72లక్షలతో నిధులు మంజూరు చేయించారని, దేవాలయం వద్ద ఎకో పాక్కు నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్డు నుంచి అడవిలో ఉన్న దేవాలయం వరకు తారు రోడ్డు వేయిస్తున్నారన్నారు. రేపో మాపో తమ పరిధిలోని కృష్ణానదిపై ఆవతలి వడ్డు వరకు వంతెన నిర్మించబోతున్నారని చెప్పారు. 10సంవత్సరాల టీడీపీ పాలనలో ఒక్కభవనాన్ని కూడా నిర్మించని కొమ్మాలపాటిని ఎందుకు విమర్శించలేకపోతున్నావని ప్రశ్నించారు. స్థాయిని మరచి దిగుజారే విధంగా మాట్లాడితే గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదా ఈశ్వరమ్మ, వెంకట్రావు దంపతులు, ఎంపీటీసీ భూక్యా స్వర్ణమ్మ, రమేష్ దంపతులు, జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసరావు, సతెమ్మతల్లి దేవాలయ కమిటి చైర్మన్ గుదారి గోపి, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వినర్ యాంపొంగు దాసు, సచివాలయ కన్వినర్ కొరివి మంగమ్మ, జిల్లా మైనారిటి సెల్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి వైద్య సర్వే

పెదకూరపాడు: గ్రామాల్లో 6, 7 వార్డుల్లో ఖాళీ ప్రదేశాల్లో, ఇళ్ల మధ్య పిచ్చి చెట్లు ఉండడంతో పురుగులు ఏర్పడి ఆప్రాంత ప్రజలకు అలర్జి సమస్యలు వస్తున్నాయని 75 త్యాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. వైద్య సిబ్బంది బుధవారం గ్రామంలోని అయా వార్డుల్లో గృహాలు సర్వే చేసి 18 మందికి అలర్జి ఉన్నట్లు గుర్తించి వారికి వైద్య సేవలతోపాటు మందులు అందించినట్లు వెల్లడించారు. గృహాలు, ఖాళీ స్థలాల్లో ఎక్కువగా పిచ్చిమొక్కలు, తుమ్మ చెట్లు ఉండటం వల్ల పురుగులు అధికంగా ఉన్నాయన్నారు.ఈపురుగులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. వెంటనే పంచాయతీ అధికారులు పిచ్చిమొక్కలు తొలగించాలని గ్రామ కార్యదర్శికి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ విజయకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ దిలీప్, పీహెచ్ఓ లావణ్య, ఏఎన్ఎం మల్లేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

• రైతుభరోసా సాయం కోసం దరఖాస్తు చేసుకోండి

ముప్పాళ్ళ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రైతుభరోసా సాయం పొందేందుకు గాను అర్హులైన రైతులు సమీప రైతుభరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారిణి ఎమ్.అరుణ బుధవారం చెప్పారు. సాయం పొందేందుకు అర్హులై ఉంటే పట్టాదారుపాసుపుస్తకం, బ్యాంక్‌ఎకౌంట్, ఆధార్ కార్డుతో రైతుభరోసా కేంద్రంలోని వ్యవసాయశాఖ సహాయ అధికారిని సంప్రదించాలన్నారు. చనిపోయిన రైతుకు సంబందించి వారి ఖాతా మార్పు చేసుకునేందుకు సంబంధిత ధృవీకరణ పత్రాలతో వారి వారసులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

• వైద్యశాలలో చికిత్స పొందుతున్న వితంతువుకు పింఛన్ పంపిణీ

సత్తెనపల్లి: పట్టణంలోని కొత్తపేట 11 వ సచివాలయం పరిధిలో నివశిస్తున్న వితంతువు 25 రోజుల క్రితం పక్షవాతం వచ్చి గుంటూరు లో చికిత్స నిమిత్తము బంధువుల ఇంటిలో ఉండి చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న వలంటీర్ నల్లగట్ల ఆదిలక్ష్మీ వితంతువుకు నెలవారీ అందించే వైఎస్ ఆర్ సామాజిక భద్రతా పింఛన్‌ను గుంటూరు వెళ్లి బుధవారం అందించింది. దీంతో ప్రభుత్వ సేవలను కొనియాడడమే గాక వలంటీర్ ఆదిలక్ష్మీని పులువురు అభినందించారు.